ప్రశాంతంగా గ్రామపాలన అధికారి పరీక్ష

- కలెక్టర్ విజయేందిరబోయి
- పరీక్షా కేంద్రం తనిఖీ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 25: గ్రామపాలన అధికారి పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు కలెక్టర్ విజయేందిర బోయితెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రం చైతన్య హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన గ్రామపాలన అధికారి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పరీక్ష ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం 1:30గంటల వరకు కొనసాగింది. పరీక్ష ప్రారంభానికి గంట ముందు నుంచే అభ్యర్థులను పరీక్ష హాల్‌లోకి అనుమతించారు. నిమిషం నిబంధన అమలులో ఉండడంతో అభ్యర్థులు కేంద్రానికి ముందే చేరుకున్నారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేశాకే కేంద్రంలోకి అనుమతించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు సజావుగా పరీక్ష రాసేందుకు చేపట్టిన చర్యలు పరిశీలించారు. ఈ పరీక్షకు మొత్తం 152 మంది కిగాను 140 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. కలెక్టర్ తోపాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఆర్డీవో నవీన్, డీఈవో ప్రవీణ్‌కుమార్, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌మహమ్మద్ అహ్మద్, డీటీ కేసీరెడ్డి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట జిల్లాలో..

నారాయణపేట టౌన్, మే 25: పట్టణంలోని శ్రీవేద సరస్వతి జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రామపాలన అధికారి పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. 111మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 102 మంది హాజరైనట్లు పేర్కొన్నారు.

పరీక్ష కేంద్రంలో కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీవో, చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు

బీఆర్ఎస్ నాయకులకు మాజీ మంత్రి పరామర్శ

ఆంజనేయులు గౌడ్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, మే 25: బాదేపల్లి పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్‌తండ్రి ఆంజనేయులు గౌడ్ అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆదివారం మండలంలోని కిష్టారం గ్రామానికి వెళ్లి ఆంజనేయులు గౌడ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్ కుటుంబాన్ని కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, మాజీ జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మాజీమంత్రి లక్ష్మారెడ్డి పరామర్శ

నవాబ్‌పేట, మే 25: మండలంలోని ఇప్పటూల్‌కు చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ యువ నాయకుడు ఎండీ అబ్దుల్లా కుటుంబాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఆదివారం పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు అబ్దుల్లా తండ్రి ఎండీ సిరాజుద్దీన్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఇప్పటూల్‌కు చేరుకొని సిరాజుద్దీన్ భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి..ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిరాజుద్దీన్ మృతి బాధాకరమని పేర్కొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, బీఆర్ఎస్ యువ నాయకులు అభిమన్యు గౌడ్ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, అనంతయ్య, శీనయ్య, నర్సింహులు, నాగిరెడ్డి, చెన్నయ్య, ప్రతాప్, యాదయ్య ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి చిట్టెం పరామర్శ

మధుసూదన్‌రెడ్డిని పరామర్శిస్తున్న ! మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్, మే 25 : అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ మాగనూరు మండల సీనియర్ నాయకుడు మధుసూదన్ రెడ్డిని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ గౌడ్ ఆదివారం హైదరాబాద్ యశోద దవాఖానలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

మాజీ ఎంపీటీసీకి ఆల పరామర్శ

అమిస్తాపూర్‌లో మాజీ ఎంపీటీసీని ఓదారుస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

భూత్పూర్, మే 25: పట్టణంలోని అమిస్తాపూర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ సత్యమ్మ భర్త బాలనాగయ్య ఆదివారం తెల్లవారు జామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అమిస్తాపూర్‌కు వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

ఎంపీ డీకే అరుణకు సమస్యలు విన్నవిస్తున్న రైతులు

మక్తల్, మే 25 : నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం మక్తల్ మండలం కాట్రేవ్‌పల్లిలో మా భూములను అధికారులు బలవంతంగా లాక్కుంటున్నారని, మీరైనా మాకు న్యాయం చేయాలని బాధిత రైలులు ఎంపీ డీకే అరుణను ఆదివారం మరికల్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. 90ఎకరాల భూమిని తమకు ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వకుండా ఇష్టానుసారంగా సర్వేలు నిర్వహించడం సరికాదన్నారు. అనుమతి లేకుండా మా భూముల్లో సర్కారు దౌర్జన్యం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, మీరైనా మాకు న్యాయం చేయాలని కోరారు. ఎంపీని కలిసిన వారిలో రైతులు కేశవులు, శ్రీనివాస్, రవి కుమార్, జిలాని, రాజు, బాలయ్య, రాములుగౌడ్, అంజప్ప, నాగేశ్, సాయిబన్న, రాములు, నారాయణ తదితరులు ఉన్నారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం

ధన్వాడ, మే 25: శాసనసభ ఎన్నికల సమయంలో అరచేతిలో వైకుంఠం చూయించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. ఆదివారం మండలంలోని కొండాపూర్‌లో ఎంపీ నిధులు రూ.2లక్షల 50వేలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సత్యయాదవ్, నాగూరావు నామాజీ, రతన్‌పాన్ గౌడ్, విమల, అంజియాదవ్, రామచంద్రయ్య, రఘువీర్ యాదవ్, జైపాల్‌రెడ్డి, కృష్ణవర్ధన్ గౌడ్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రతిభావంతులకు సన్మానం

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు సరాఫ్‌నాగరాజు

నారాయణపేట, మే 25: పట్టణంలోని అభినందన గార్డెన్ ఫంక్షన్ హాల్లో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలో పదో తరగతి, ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు అన్నారు. ఆదివారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 10వ తరగతిలో 500పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో 400పైగా, ద్వితీయ సంవత్సరంలో 900పైగా మార్కులు వచ్చిన విద్యార్థులకు సన్మానం తోపాటు మెమొంటోలు అందజేస్తామన్నారు. ఇటీవలే ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన, పదోన్నతి పొందిన, పదవీ విరమణ పొందిన వారిని సన్మానించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెంకటయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

ట్రైసిటీ మహానగరంగా పాలమూరు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 25: భవిష్యత్‌లో భూత్పూరు, మహబూబ్‌నగర్, జడ్చర్లతో కలిసి ట్రైసిటీ అద్భుత మహానగరంగా పాలమూరు మారనుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. టీయూఐడీఎఫ్ ద్వారా నగర పాలక సంస్థ కార్పొరేషన్ పరిధిలో నీటి సరఫరా అభివృద్ధికి రూ.220.94కోట్లు మంజూరయ్యాయని విజన్ 2047తో మహబూబ్‌నగర్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పుడు పాలమూరు జనాభా మూడు లక్షలు ఉందని, 2047 వరకు 5లక్షల వరకు పెరగనుందని అంచనా వేసినట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా తాగునీటి అవసరాలు తీర్చడానికి కృషి చేస్తామన్నారు. మయూరీ ఏకో పార్క్ అభివృద్ధి చేస్తామని, త్వరలో పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.

దినపత్రికలు చదవితే విజ్ఞానం

పిల్లలకు దినపత్రికలు చదవడం అలవాటు చేయాలని, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షణం చేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మైలేజ్ మోడల్ విలేజ్ ఫౌండేషన్ సౌజన్యంతో వందేమాతరం ఫౌండేషన్, శృతిలయ కల్చరల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ ఫస్ట్ నవరత్నాలు కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పిల్లలకు సంస్కారం నేర్పాల్సింది ఇంట్లో ఉన్న పెద్దలేనన్నారు. సెల్ ఫోన్‌లకు దూరంగా ఉంచాలని, టీవీలు, సినిమాలతో వారిపైన చెడు ప్రభావం పడే అవకాశం ఉంటుందన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే దిన పత్రికలను చదవాలన్నారు. తల్లిదండ్రులు తప్పకుండా పేరెంట్స్ మీటింగ్‌కు హాజరుకావాలని కోరారు. అవకాశాలు ఉన్నప్పుడు రాష్ట్రంలోని దర్శనీయ ఆలయాలు, ప్రదేశాలను సందర్శించి మన సంస్కృతిని, సంప్రదాయాలు, వారసత్వ సంపదను తెలియజేయాలన్నారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, సీజే బెనహర్, కృష్ణయ్యయాదవ్, సుధాకర్ గౌడ్, గుండా మనోహర్, చిత్తరంజన్‌దాస్, రమేశ్ గురూజీ, రఘు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాదపూజ అనంతరం తమ బిడ్డలను ఆలింగనం చేసుకుంటున్న తల్లిదండ్రులు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

సమస్యలు పరిష్కరించాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 25: పట్టణంలోని బాలాజీనగర్‌లో నెలకొన్న సమస్యలు తీర్చాలంటూ ఆ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సనాతన బాలరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లు మొత్తం విస్తరించాలని కోరారు. ముఖ్యంగా కాలనీ మెయిన్ రోడ్‌పై 6 ఫీట్లు అడ్డంగా విద్యుత్ స్తంభాలు ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు కాలనీవాసులు తెలిపారు.

టీపీయూఎస్ అధ్యక్షురాలిగా మంజుల

నియామకపత్రం అందుకున్న మంజులతో రాష్ట్ర నాయకులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 25: తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం (టీపీయూఎస్) మహబూబ్‌నగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా గుమ్మడి మంజులను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు నియామక పత్రాన్ని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం రాములు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రావణి రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివప్రసాద్, రాష్ట్ర కోశాధికారి నాగార్జున చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. మంజుల మాట్లాడుతూ.. అప్పగించిన బాధ్యతను కృతనిశ్చయంతో నిర్వర్తిస్తానని తెలుపుతూ టీపీయూఎస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మక్తల్, మే 25 : రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మహిళ మృతిచెందిన ఘటన ఆదివారం మక్తల్‌లో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. కృష్ణ మండలం గుడెబల్లూరుకు చెందిన పార్వతమ్మ(43) తల్లిగారి గ్రామమైన మక్తల్‌కు ఆదివారం వచ్చింది. శుభకార్యం ముగించుకొని తిరుగు ప్రయాణంలో తన సోదరుడు తిమ్మప్ప బైక్‌పై స్వగ్రామానికి వెళ్తుండగా మక్తల్ మున్సిపాలిటీలోని చందా పూల్ శివారులో కుక్క అడ్డురావడంతో బైక్ కిందపడి పార్వతమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. మక్తల్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ పార్వతమ్మ మృతి చెందింది. తిమ్మప్పకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భాగ్యల క్షిత్రిడ్డి తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న మురళీధర్‌గౌడ్

భూత్పూర్, మే 25: మున్సిపాలిటీ కేంద్రంలో 10వ వార్డుకు చెందిన అక్కమ్మ తీవ్ర అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకుడు మురళీధర్ గౌడ్ కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా 4వ వార్డుకు చెందిన తప్పెట కొట్టే పెంటయ్య మృతి చెందాడు. ఈ కుటుంబానికి బీఆర్ఎస్ యువత విభాగం ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రేమ్‌కుమార్ రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ గడ్డం రాములు, నాయకులు మల్లేశ్, వెంకటేశ్, భీమస్వామి, వహీద్ పాల్గొన్నారు.

సోషల్ మీడియాను మంచికి వినియోగించాలి

- నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట, మే 25: సామాజిక మాధ్యమాలను మంచి పనులకు వినియోగించాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ సూచించారు. ఆదివారం ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, ఇతర మనోభావాలు కించపరిచేలా పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయంగా, కుల, మత, ప్రాంతీయంగా ప్రజల భద్రత, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నవాటిని పోస్టులు చేయరాదని, షేర్ చేయరాదన్నారు. ఈ తరహా కార్యకలాపాలు సాగించే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని, వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మే 25: కౌకుంట్ల మండలంలోని పేరూరు జెడ్పీ హైస్కూల్‌లో చదువుకున్న 1993-94 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి బాలస్వామి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలిసిన బాల్య మిత్రులు తమ తోటి మిత్రుడిని ఆదుకునేందుకు డబ్బును పోగుచేసిరూ.73,500 సాయాన్ని ఆదివారం బాధిత మిత్రుడు బాలస్వామికి అందజేశారు. ఆర్థిక సాయాన్ని అందజేసిన సందర్భంగా పలువురు గ్రామస్తులు వారి స్నేహాన్ని ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, శంకర్, కృష్ణసాగర్, రాజుగౌడ్, వెంకటేశ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రముఖ వైద్యుడు ఆర్నాల్డ్ మృతి

జడ్చర్ల టౌన్, మే 25: జడ్చర్లలోని ఎంబీ మెడికల్ దవాఖాన నిర్వాహకులు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ పి.బి. ఆర్నాల్డ్ (87) హైదరాబాద్‌లోని ఏఐజీ దవాఖానాలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఏడుట్ల మండలం గొల్లపల్లిలో 1938లో జన్మించాడు. ఆర్నాల్డ్ మృతిపట్ల ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, వైద్యులు, పట్టణవాసులు సంతాపం తెలియజేశారు.

పట్టుదలతో చదివితే లక్ష్యసాధన

జడ్చర్ల టౌన్, మే 25: పట్టుదలతో చదివితే లక్ష్యసాధన సులభతరం అవుతుందని ఆవోపా జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. జడ్చర్ల ఆర్యవైశ్య అఫీషియల్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల రోజులపాటు పదోతరగతి విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం జడ్చర్లలోని ఉదయ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో తిమ్మాజిపేట ఎంఈవో సత్యనారాయణశెట్టి, ఆవోపా జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ టాపర్‌కి సన్మానం

విద్యార్థినిని సన్మానిస్తున్న ఎంఈవో

కోస్గి, మే 25: పాలిటెక్నిక్ ఫలితాల్లో 120 మార్కులకుగాను 112 మార్కులు సాధించిన కోస్గి మున్సిపాలిటీలోని నాగసాన్‌పల్లికి చెందిన విద్యార్థిని ఊరి ముందరి ఐశ్వర్యను ఎంఈవో శంకర్‌నాయక్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ వేణుగోపాల్ ఆదివారం సన్మానించారు. ఎంఈవో మాట్లాడుతూ.. ఎంజేపీ పాఠశాలలో చదివిన ఐశ్వర్య జిల్లాస్థాయిలో మొదటిస్థానంలో రావడం చాలా సంతోషకరమైన విశయమన్నారు. అలాగే పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి అజయ్‌కుమార్‌ను కూడా సన్మానించారు. కార్యక్రమంలో బస్వరాజ్‌యాదవ్, ఓంప్రకాశ్, గోపాల్‌గౌడ్, శివకుమార్, బాల్‌రాజ్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

1నుంచి రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానిక శిక్షణ తరగతులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 25: భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు జూన్ 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో మొదటిసారిగా నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్ తెలిపారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలు, రాష్ట్ర యూనివర్సిటీల నుంచి 300 మంది విద్యార్థి ప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన అతిథులు హాజరవుతారని తెలిపారు. ఈ విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు శ్రీనాథ్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆది, పవన్, జిల్లా నాయకులు ఈశ్వర్, భగవంతు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ జిల్లా కమిటీ సభ్యుడిగా రవీంద్రబాబు

నియామకపత్రం అందుకుంటున్న రవీంద్రబాబు

మహబూబ్‌నగర్, మే 25: ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడిగా ఆది రవీంద్రబాబు నియామకమయ్యారు. ఆదివారం సోషల్ వెల్ఫేర్ డీడీ ఆంజనేయులు చేతులు మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రవీంద్ర బాబు మాట్లాడుతూ.. తన పదవీకాలంలో ఎస్సీ, ఎస్టీల సామాజిక న్యాయం, అంటరానితనం నిర్మూలనపై సమర్థవంతంగా, నిబద్ధతతో నిజాయితీగా వ్యవహరిస్తానని తెలిపారు. తనకు అవకాశం కల్పించినందుకు కలెక్టర్ విజయేందిర బోయికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జూన్ 3న సైక్లింగ్ పోటీలు

మక్తల్, మే 25 : జూన్ 3న సైకిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా స్థాయి అండర్-14, 16 బాల బాలికలకు 10 కిలో మీటర్ల సైక్లింగ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

అ'పూర్వ' కలయిక

- ఉత్సాహంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం
- పూర్వ ఉపాధ్యాయులకు శాలువా, పూలమలతో సన్మానం

మహబూబ్‌నగర్, మే 25: మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని ధర్వాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 1993-94 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను ఆహ్వానించి పూలమాల శాలువాతో సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు పాపిరెడ్డి, చంద్రారెడ్డి, సుభాష్, ఆంజనేయులు, శాంతయ్య, గోపాల్‌గౌడ్, శ్యామలదేవి, నారాయణ రెడ్డి, పూర్వ విద్యార్థులు యాదయ్య, పెంటయ్య, వెంకటేశ్ యాదవ్, రాజుగౌడ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మూసాపేట మండలంలో..

మూసాపేట(అడ్డాకుల), మే 25: అడ్డాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అదే పాఠశాలలో ఆదివారం ఒకే వేదికపై కలుసుకున్నారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన నాటి అధ్యాపకులను ఆహ్వానించారు. విద్యార్థుల పరిచయ కార్యక్రమం అనంతరం అధ్యాపకులు సత్యన్న, నీలకంఠం, అనంతయ్య, అరుణ, సువర్ణను శాలువా, పూలమాలతో సన్మానించి ఆశీర్వాదం పొందారు. నాటి జ్ఞాపకాలు, చిలిపి చేష్టలను నేమరువేసుకున్నారు. ఒకేవేదికపై సామూహిక భోజనాలు చేశారు. అనంతరం తమ ఎదుగుదలకు పునాది అయిన పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని పూర్వ విద్యార్థులు ప్రతిజ్ఞబూనారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మహేశ్‌యాదవ్, ప్రవీణ్, కిషన్ నాయక్, రవి, శశిధర్‌రెడ్డి, శివ, రాములు, హేమలత, సత్యమ్మ, శశిరేఖ, శోభారాణి, రాధిక, స్వాతి, రాధ, వరలక్ష్మి, రాణి తదతరులు పాల్గొన్నారు.

దేవరకద్ర మండల కేంద్రంలో..

దేవరకద్ర,మే 25: మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్ 2006-07సంవత్సరంలో పదో తగరతిని చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఉపాధ్యాయులతో కాలక్షేపం చేశారు. కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు పులి జమున, పద్మావతి, ఉమ, ఉషారాణి, జ్యోత్స్న, మునావర్ సుల్తాన పాల్గొన్నారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, మే 25: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2001-02 సంవత్సరం పదో తరగతి పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు ఒకే వేదికపై కలుసుకొని గత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. కార్యక్రమంలో సత్యం, ఆనంద్, రాజు, భాస్కర్, శ్రీను, నాగరాజు, యశోద, రేవతి, ప్రీతి, కల్పన, పూర్వ ఉపాధ్యాయులు అనంతప్ప, శ్రీనివాసులు, రేణుక, రాజేశ్వరి పాల్గొన్నారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, మే 25: మండలంలోని కరివెన జెడ్పీహెచ్ఎస్‌లో 2001-02సంవత్సరం పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు లక్ష్మణ్, ప్రమీలను ఘనంగా సత్కరించ